రేపు జాబ్‌మేళా

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఈనెల 29న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. టిసిఎస్ కంపెనీలో బిపిఒ (ఆన్‌లైన్ ట్రైనింగ్), డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్), కోజెంట్ ఈ సర్వీసెస్ కంపెనీలో బిపిఒ నిట్ ఐసిఐసిఐ బ్యాంకు రిలేషన్‌షిప్ మేనేజర్, ఇసుజు మోటార్స్, సియాన్ ఇహెచ్ఐడబ్ల్యుఎ సుమిత్, శ్రీకాళహస్తి ఫైప్స్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, బిటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులని స్పష్టం చేశారు. వీరికి నెలకు రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం, ఇన్సెంటివ్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9949094968, 8074554118 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎచ్చెర్ల యాత్ర టిడిపికి హెచ్చరిక

- డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర
- చంద్రబాబును మట్టి కరిపించాలి : ధర్మాన
- బిసిలను టిడిపి అవమానించింది : సీదిరి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, రణస్థలం

ఎచ్చెర్ల నియోజకవర్గ సామాజిక సాధికార యాత్రకు తరలివచ్చిన జనమే టిడిపి ఓటమికి ఒక హెచ్చరిక అని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. టిడిపికి ధనబలమైతే వైసిపికి జనం, జగనే బలమన్నారు. చంద్రబాబు 65 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ ఇస్తే, జగన్ 60 ఏళ్లకే ఇస్తున్నారని చెప్పారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో సంక్షేమం, పాలనాపరంగా అనేక మార్పులు వచ్చాయని చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో రూ.300 కోట్లతో ఫిషింగ్ హార్బర్ కేటాయించిందని, దీనికోసం మత్స్యకారులు ఉద్యమాలు, ఆందోళనలు చేసే వచ్చాయా అని ప్రశ్నించారు. మత్స్యకారులతో ఓట్లు వేయించుకున్న టిడిపి 2014లో మత్స్యకారులకు ఎమ్మెల్యే సీటు హామీనిచ్చి మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు చెందిన మత్స్యకారుడికి మంత్రి పదవి ఇచ్చి, వారి సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించారని చెప్పారు. 2014 ఎన్నికల ముందు డ్వాక్రా, రైతు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు హామీనిచ్చి మోసం చేశారని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.13,500 ఇస్తున్నారని, చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకుని వారికి రూ.24 వేలు అందిస్తున్నారని, ఇలా అన్ని తరగతుల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు సాయంగా అందిస్తున్న డబ్బులను చంద్రబాబు వృథా అంటున్నారని, ఆయనంటే వారికి అవకాశమిస్తారా అని ప్రశ్నించారు. పరిపాలనా రాజధానికి విశాఖ అనువైన ప్రాంతమని, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అమరావతిలో రాజధాని ఏర్పాటు చేసిన చంద్రబాబును మట్టి కరిపించాలన్నారు. నాయకుల మధ్య మనస్పర్థలు ఉండొచ్చు గానీ ఆ పార్టీకి ఇబ్బంది కలిగించకూడదన్నారు. కిరణ్ కుమార్ గెలుపునకు సమిష్టి కృషి పనిచేయాలని సూచించారు.

ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటున్నారు : సీతారాం

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీగా జనం పోటెత్తుతుండడం టిడిపి హయాంలో జరిగిన అన్యాయానికి ప్రజలు తీర్చుకుంటున్న ప్రతీకారమని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పించి సామాజిక సాధికారతను సాధించడానికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు.

14 ఏళ్లు ఏం చేశారు : అప్పలరాజు

రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలను అవమానించిన పరిస్థితులను చూశామని చెప్పారు. ఎచ్చెర్లలో ఒక సమస్యపై చంద్రబాబును కలిసిన సందర్భంలో తోలుతీస్తామంటూ బెదిరించారని గుర్తు చేశారు. హార్బర్ల కట్టలంటూ పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారని, 14 ఏళ్లు సిఎంగా చేసిన చంద్రబాబు ఏ రోజైనా హార్బర్లు, పోర్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారా అని ప్రశ్నించారు.

సభాధ్యక్షులు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, వాటిని సహించలేక ప్రతిపక్ష పార్టీలు కక్షలతో ఓడించాలని చూస్తున్నారని చెప్పారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ తరగతులకు మంత్రివర్గంలో ప్రాధాన్యం కల్పించడంతో పాటు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లుగా అవకాశం ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

బిసిల అభ్యున్నతే ధ్యేయంగా పాలన : కృష్ణదాస్

బిసిల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రణస్థలంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 50 కులాలకు సంబంధించి 36 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బిసిలను ఆదుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా పైడిభీమవరంలో అన్ని వర్గాల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వై.వి సుబ్బారెడ్డి, విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు ఎన్.నాయుడుబాబు, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టి.సీతారాం, ఎల్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

వాహనాలు ఆపేయడంతో నడుచుకుంటూ వస్తున్న ప్రయాణికులు

జనానికి తప్పని అవస్థలు

బస్సు యాత్రతో జనానికి అవస్థలు తప్పలేదు. చిలకపాలెంలో సభ నిర్వహణకు పొందూరు రోడ్డుపై అడ్డంగా వేదిక ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పొందూరు నుంచి ప్రధాన రహదారికి చేరుకునే మార్గంలో ఆంక్షలు విధించడంతో కిలోమీటరు దూరంలోనే వాహనాలు ఆపేశారు. దీంతో పిల్లలు, వృద్ధులు నడుచుకుంటూ చిలకపాలెం ప్రధాన రహదారికి చేరుకున్నారు. సభ ఏర్పాట్లలో భాగంగా రోజంతా దుకాణాల ముందు బారికేడ్లు కట్టడంతో వ్యాపారాలు నిలిచిపోయాయి. సభలో కూర్చొనేందుకు పూర్తిస్థాయిలో కుర్చీలు వేయకపోవడంతో, వచ్చిన జనం ఒకరినొకరు తోసుకుంటూ కనిపించారు. తోపులాటలో చిక్కుకుపోతామనే ఆందోళనతో కొందరు మహిళలు బయటకు వచ్చేశారు. శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతుండగా పార్టీ కార్యకర్తలు గోలపెడుతుండటంతో ఆపమంటూ రెండు, మూడు పర్యాయాలు చెప్పారు. వారు అదే కొనసాగిస్తుండటంతో ఆయన అసహనంతో మధ్యలోనే ప్రసంగం ఆపేశారు.

జాబ్ కేలండర్ ఎప్పుడు..?

స్పీకర్‌ను ప్రశ్నించిన నిరుద్యోగి

ప్రజాశక్తి - ఆమదాలవలస

జాబ్ కేలండర్‌ను ఎప్పుడు విడుదల చేస్తారని అక్కులపేటకు చెందిన పేడాడ సాయి ప్రశాంత్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను ప్రశ్నించారు. మండలంలోని అక్కులపేటలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ స్పీకర్ వెళ్తున్న క్రమంలో ఈ ప్రశ్న ఎదురైంది. నిరుద్యోగుల కోసం ఉద్యోగాల భర్తీని చేపట్టలేదని, గ్రూపు-1, 2, డిఎస్‌సి పోస్టుల ఊసే లేకుండా పోయిందని సాయి ప్రశాంత్ స్పీకర్ దృష్టికి తీసుకొచ్చాడు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూపు-1, 2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎస్‌సి కాలనీకి చెందిన ముద్దాడ సింహాద్రి పథకాల పేరుతో డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి రోడ్డుపైకి ఆటోలతో వెళుంటే రవాణా శాఖ, పోలీసులు చలానాల పేరుతో ఇచ్చిన డబ్బులు కంటే మూడు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారని స్పీకర్‌కు తెలిపాడు. జలకళ పథకం కింద బోరు తవ్వించామని, నేటికీ బిల్లు మంజూరు కాలేదని గురుగుబెల్లి రమణమ్మ స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తామని స్పీకర్ హామీనిచ్చారు. శ్రీనివాసాచార్యులపేటలో నేతన్న నేస్తం, చేయూత పథకాల డబ్బులు పడలేదని నీలవేణి స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. పంట నష్టం, విద్యా దీవెన తనకు ఇచ్చినట్లు బుక్‌లెట్‌లో రాశారని, తనకు ఇవ్వని వాటిని ఇచ్చినట్లు ప్రచురించడం ఏమిటని బొడ్డేపల్లి శ్యామలరావు స్పీకర్‌ను ప్రశ్నించారు. స్పీకర్ సంబంధిత అధికారులను పిలిచి, ఇటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. ఒంటరి మహిళగా జీవిస్తున్న తనకు పెన్షన్ రావడం లేదని నాసిక శకుంతల చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇచ్చే వారని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో ఇప్పుడు ఇవ్వలేకపోతున్నామని స్పీకర్ బదులిచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, వైద్యాధికారి మీనాక్షి, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, విద్యుత్ ఎఇ రవికుమార్, ఎపిఎం పైడి కూర్మారావు, ఎపిఒ లక్ష్మీనరసమ్మ, మాజీ ఎంపిటిసి గురుగుబెల్లి ప్రభాకరరావు, గురుగుబెల్లి నీలారావు, మెట్ట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

డిసెంబరు 15 నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహించే 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. పోటీలకు సంబంధించిన పోస్టర్, లోగోలను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి జెడ్‌పి సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రాలో భాగంగా క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్‌తో పాటు 3కె మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఆయా ప్రాంతాల్లోని సాంప్రదాయ ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 15 ఏళ్లు నిండిన వారు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, వారికి క్రీడల్లో ప్రాధాన్యత ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. పురుషులు, మహిళల కోసం ఐదు విభాగాల్లో గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో వేర్వేరుగా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాలు నివాసంగా ఉండాలన్నారు. ఆధార్ గానీ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో గానీ పోటీలకు నమోదు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయి పోటీల్లో విజేతలకు నియోజకవర్గాల స్థాయిలో.. నియోజకవర్గాల పోటీల్లో విజేతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలకు సంబంధించి విజేతలకు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.35 వేలు, జిల్లాస్థాయిలో రూ.60 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, జిల్లాస్థాయిలో రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.పది వేలు అందజేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి విజేతలకు ప్రథమ బహుమతి రూ.ఐదు లక్షలు, ద్వితీయ బహుమతి రూ.మూడు లక్షలు, తృతీయ బహుమతి రూ.రెండు లక్షలు అందజేయనున్నట్లు వివరించారు. ఈ క్రీడల్లో పాల్గొనే ఔత్సాహికులు www.aadudamandhra.ap.gov.in వెబ్‌సైట్‌లో గానీ, వాలంటీర్ల వద్ద గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు, డిఇఒ వెంకటేశ్వరరావు, డిఎస్‌డిఒ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేలో లోపాలు సరిదిద్దాలి

'స్పందన'కు 182 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో చేపట్టిన భూ సమగ్ర రీ సర్వేలో అనేక లోపాల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు రైతులు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 182 వినతులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఏళ్ల తరబడి సాగుహక్కు పొంది ఉన్న రైతులకు బదులు రీ సర్వే అనంతరం రికార్డుల్లో కొత్త పేర్లు ఉంటున్నాయని, లోపాలను సరిదిద్దాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం, గురుస్వామి, గణేష్ వినతిపత్రం అందజేశారు. నగరపాలక సంస్థ పరిధి పెరగడంతో పాటు రోడ్లు, కాలువలు పెరిగాయని, దీనివల్ల కార్మికులపై పనిభారం బాగా పెరిగిందన్నారు. మృతి చెందిన, రిటైర్మెంట్ పొందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్మికులను కాదని రాజకీయ నాయకులు తమ అనుచరులకు ఉద్యోగాల్లో నియమించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఆపాలన్నారు.

జిల్లాలో రైతాంగం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు వినతిపత్రం అందించారు. వంశధార, నారాయణపురం, తోటపల్లి ప్రాజెక్టులపై నిర్మించిన వ్యవసాయ కాలువల్లో పూడికతీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టిందని, ఫలితంగా ఎగువ ప్రాంతాలకు నీరు వెళ్లడం లేదన్నారు. కాలువల్లో ఉన్న షట్టర్లు పూర్తిగా తుప్పుపట్టి కొట్టుకుపోయాయని చెప్పారు. నీటి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన లస్కర్ వ్యవస్థను ప్రభుత్వం ధ్వంసం చేసిందని వారి స్థానే కనీసం సచివాలయం ఉద్యోగుల్లో ఎవరికో ఒకరికి బాధ్యత అప్పగించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పిసిసి ప్రధాన కార్యదర్శి అంబటి కృష్ణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి తదితరులు ఉన్నారు.

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

బెజ్జిపురం యూత్ క్లబ్ సేవలు భేష్

నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్న బెజ్జిపురం యూత్ క్లబ్ సేవలను కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అభినందించారు. మన్ కి బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ యూత్‌క్లబ్ సేవలను కొనియాడడం గర్వకారణమన్నారు. జెడ్‌పి సమావేశ మందిరంలో బెజ్జిపురం యూత్ క్లబ్ వ్యవస్థాపకులు ఎం.ప్రసాదరావు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాకు మంచి గుర్తింపు తేవాలన్నారు. కొంతకాలంగా బెజ్జిపురం యూత్ క్లబ్ సేవల వివరాలను ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అడగడంతో, 1996 నుంచి యూత్ క్లబ్ చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరాలను అందజేశామన్నారు.

సంతృప్తిస్థాయిలో సత్వరం పరిష్కారం

స్పందన, జగనన్నకు చెబుదాంలో వచ్చే ఫిర్యాదులపై అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పందన అనంతరం అధికారులతో మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, మెప్మా, డ్వామా పీడీలు కిరణ్, చిట్టిరాజు, డిఎస్‌ఒ వెంకటరమణ, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠిక స్ఫూర్తి

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

భారత రాజ్యాంగ పీఠికను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం న్యాయాధికారులు, న్యాయశాఖ ఉద్యోగులతో రాజ్యాంగ పీఠికను చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలపై సరైన అవగాహన పెంచుకొని నిబద్ధత కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, మెజిస్ట్రేట్‌లు కందికట్ల రాణిశ్రీ, భరణి పెద్దసంఖ్యలో న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

పారాలీగల్ వాలంటీర్లకు ఐడి కార్డులు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలోని న్యాయ సేవా సదన్‌లో సోమవారం నిర్వహించిన ఐదో రోజు శిక్షణా కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లకు జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారాలీగల్ వాలంటీర్లు ఐడి కార్డులను దుర్వినియోగం చేయరాదన్నారు. ఇవి ఉచితంగా న్యాయ సేవలు అందించడానికి మాత్రమేనన్నారు.

శాశ్వత లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శాశ్వత లోక్ అదాలత్‌తో ఉచితంగా సత్వర న్యాయ సహాయం అందుతుందని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జి.జ్ఞాన సువర్ణరాజు అన్నారు. స్థానిక వికాస్ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. శాశ్వత లోక్ అదాలత్ ప్రజలకు ఎంతగా ఉపయోగపడుతుందో పలు ఉదాహరణలతో వివరించారు. శాశ్వత లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా పది రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవల్లో ఎలాంటి అవాంతరాలు, లోపాల వల్ల నష్టాలకు త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. జాతీయ లోక్ అదాలత్, శాశ్వత లోక్ అదాలత్‌కు గల వ్యత్యాసంపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ అదాలత్‌తో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. సదస్సులో వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ కూన వేణుగోపాలరావు, వైస్ డైరెక్టర్ కూన మురళీకృష్ణ, న్యాయవాది ఇందిరా ప్రసాద్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

పాస్ పోర్ట్ పోయింది. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం బొరివంక పోస్టు సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన **నర్తు కృష్ణారావు,** S/o నర్తు తాతయ్య చెందిన పాస్ పోర్ట్ నెంబర్ K9446817 సన్యాసిపుట్టుగ నుంచి కవిటి జిరాక్సులు తీసేందుకు బైక్ మీద వస్తుండగా మార్గమధ్యలో పడిపోయింది. ఎవరికైనా దొరికిన ఎడల నర్తు కృష్ణారావుకు గానీ కవిటి పోలీస్ స్టేషన్లో కానీ అప్పగించాలని విజ్ఞప్తి.

9652728647

ఇద్దరు సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి - పొందూరు

మండలంలోని తాడివలస సర్పంచ్ తమ్మినైన మణెమ్మ, మొదలవలస సర్పంచ్ మొదలవలస నీలవేణి చెక్ పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఒ సీపాన హరిహరరావు తెలిపారు. తాడివలసలో చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదంటూ ఈనెల 11వ తేదీన సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. గ్రామంలో చేసిన పనులకు సంబంధించి 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.ఎనిమిది లక్షల పైనే చెల్లించామని, నిధుల్లేకపోవడంతో మిగతా మొత్తం చెల్లించలేకపోయినట్లు సర్పంచ్ మణెమ్మ వివరణ ఇచ్చారు. గతంలోనే ఇదే సమస్యపై ఇచ్చిన మెమోపై హైకోర్టు స్టే విధించిందని, ఇదే విషయంపై చెక్ పవర్ రద్దు చేశారని సర్పంచ్ తెలిపారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు.

న్యాయ పోరాటం చేస్తాం

చెక్ పవర్ రద్దు నోటీసులో పరిపాలనా అధికారాలు కూడా రద్దు చేస్తున్నట్లు ఇచ్చారని, దీనిపైనా న్యాయ పోరాటం చేస్తానన్నారు. మొదలవలసలో వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణ బిల్లుకు సంబంధించి చెల్లింపుపై ఈనెల 9న నోటీసు జారీ చేశారని, దీనికి సమాధానం పంపే లోపే చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారని సర్పంచ్ నీలవేణి పేర్కొన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో చెక్ పవర్ రద్దుపై స్టే విధించినట్లు తెలిపారు. రాజకీయ కక్ష కారణంగానే ఈ సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM A.C.P.NO. 47/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SRIKAKULAM Branch. --Disputant
And:
CHINTADA DHANA LAKSHMI & 5 Others --Opponents
To,
OPP-5: Bevara Durga Prasad, S/o Narayana Rao, w/as Sr. Asst. 0/0.Executive Engineer, Water Resource Dept., (Spl.Cons.Div.) Srikakulam Dist.

Please take notice that the above Dispute is Filed against Opp-1 and Five Others for Recovery of Rs.1,20,354/- and the sames posted to **15-12-2023** for the appearance of you i.e., Opponent No. 5 before the Deputy Registrar of Chits, Srikakulam **at 10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits)

PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR/ DISTRICT REGISTRAR, SRIKAKULAM A.C.P.NO. 48/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SRIKAKULAM Branch. --Disputant
And:
OMMI APPA RAO & 6 Others --Opponents
To:
OPP-1: Ommi Appa Rao S/o Suryanarayana, R/at 3rd Lane, Varalakshmi Nagar, Santhakaviti Road, Dolapeta, Rajam, Srikakulam.

Please take notice that the above Dispute is Filed against Opp-1 and Six Others for Recovery of Rs. 28,581/- and the same is Posted **15-12-2023** for the appearance of you i.e., Opponent No.1 before the Deputy Registrar of Chits, srikakulam at **10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits)

PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KOTTA ROAD, VARAM SUPER MARKET UPSTAIR, SRIKAKULAM-532001 ARBITRATION/DISTPUTE CLAIM PETITION NO: 59/2023

Between:
Kapil Chits (Kosta) Private Limited, Represented by its Asst.Manager, Srikakulam Branch, Srikakulam district.
... Disputant
AND
Gunta Purushottam and others
... Opponents
Opponent:1
Gunta Purushottam, S/o Late Narayana, Hindu, Aged 57 years, Resident at, Plot No:306, 6th Line, PN Colony, Srikakulam Dist

Please take Notice That The above named disputant Filed the above Arbitration Claim Petition against you, and the matter coming for your appearance and stands posted to **15-12-2023** on the day your personally or through advocate attend before the honorable deputy registrar of chits at Srikakulam at about 10.30 AM filing which the instructions court decided under the court of Law.

Sri. D. RAMA RAO,
Smt. M.Sridevi
Advocates,
Srikakulam.

IN THE HONOURABLE COURT OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KOTTA ROAD, VARAM SUPER MARKET UPSTAIR, SRIKAKULAM-532001 ARBITRATION/DISTPUTE CLAIM PETITION NO: 63/2023

Between:
Kapil Chits (Kosta) Private Limited, Represented by its Asst.Manager, Srikakulam Branch, Srikakulam district.
... Disputant
AND
Kinjarapu Prasanna Kumari and others
... Opponents
Opponent:6
Malayala Sivaram Kapil, S/o Jaya Rao, Hindu, Aged 33 Years, Resident at, D.No-1-5-216, Hudco Colony, Near RIMS, Balaga, Srikakulam Dist.

Please take Notice That The above named disputant Filed the above Arbitration Claim

Petition against you, and the matter coming for your appearance and stands posted to **15-12-2023** on the day your personally or through advocate attend before the honorable deputy registrar of chits at Srikakulam at about 10.30 AM filing which the instructions court decided under the court of Law

Sri. D. RAMA RAO,
Smt. M.Sridevi
Advocates,
Srikakulam.

IN THE HONOURABLE COURT OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KOTTA ROAD, VARAM SUPER MARKET UPSTAIR, SRIKAKULAM-532001 ARBITRATION/DISTPUTE CLAIM PETITION NO : 31/2021

Between:
Kapil Chits (Kosta) Private Limited, Represented by its Asst.Manager, Srikakulam Branch, Srikakulam district.
... Disputant
AND
Andhavarapu Suneetha and others
... Opponents
Opponents:
Opp-1 : Andhavarapu Suneetha, W/o Srinivasa rao Rao, Hindu, Aged 46 Years, Resident at, D.No:10-4-22/A, Srinivasa traders, Market road, Srikakulam.-532001
Opp-2: Andhavarapu Srinivasa Rao, S/o Late Ramayya, Hindu, Aged 49 Years, Resident at, D.No:10-4-22/A, Srinivasa traders, Market road, Srikakulam-532001.
Opp-5: Gudla Prameela, w/o Suryaprakasa rao, Hindu, Aged 64Years,Resident at, D.No 10-5-42, KalingaRoad, Near Bhashyam high School, Srikakulam-532001.

Please take Notice That The above named disputant Filed the above Arbitration Claim Petition against you, and the matter coming for your appearance and stands posted to **15-12-2023** on the day your personally or through advocate attend before the honorable deputy registrar of chits at Srikakulam at about 10.30 AM filing which the instructions court decided under the court of Law

Sri. D. RAMA RAO,
Smt. M.Sridevi
Advocates,
Srikakulam.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి- పోలాకి

మండలంలో చీడివలసకు చెందిన దళిత మహిళ కాయ పార్వతిపై మరణాయుధాలతో దాడికి పాల్పడిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి జోగి గన్నయ్య, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు ఆర్.సురేష్‌బాబు డిమాండ్ చేశారు. మండలంలోని చీడివలసలోను, తహశీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతిపై దాడి చేసి వారం రోజులు గడుస్తున్నా... దాడి చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆవేదన కలిగించిందన్నారు. దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. అలాగే చీడివలసలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి దళితలకు భద్రత కల్పించాలన్నారు. పార్వతికి 13 కుట్లు పడినా ఇప్పటి వరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో చలపతిరావు, వి.రాజారావు, జోగి నర్సింహులు, కోతి శ్రీనివాసరావు, కాల వెంకటరమణ, కాల సింహాచలం, కాల జగ్గారావు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

స్పందన ఫిర్యాదులపై తక్షణ చర్యలు

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

స్పందన ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఎస్‌పి జి.ఆర్ రాధిక ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 37 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. కుటుంబ తగాదాలు 3, పౌర సంబంధమైనవి 8, ఆస్తి తగాదాలకు సంబంధించినవి 5, పాతవి 7, ఇతరత్రా పలు అంశాలపై 14 అందిన్నాయి. అనంతరం ఫిర్యాదులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని సానుకూలంగా స్పందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందజేశారు. ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పై ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి నివేదించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు టి.పి.విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి పాల్గొన్నారు.

శంకుస్థాపనలు చేశారు... రోడ్లు మరిచారు

గిరిజన గ్రామాల్లో అర్ధాంతరంగా ఆగిన పనులు

ప్రజాశక్తి- బూర్జ

మారుమూల పల్లెలతో పాటు గిరిజన గ్రామాలకు సైతం పక్కారోడ్లు నిర్మిస్తామని, ఇది ప్రభుత్వ లక్ష్యమని ప్రకటనలు గుప్పించిన స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాల అయినప్పటికీ నేటికీ ఆ రహదారులు దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. తమ ప్రభుత్వ హయాంలో గిరిజన గ్రామాలకు సైతం పక్కా రహదారులు నిర్మిస్తామని స్పీకర్ తమ్మినేని సీతారాం 2021లో మండలంలో పలు గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా మండలంలోని మదనాపురం, సరుబుజ్జిలి రోడ్డు నుండి జంగాలపాడు వయా మసానుపుట్టి గ్రామాలకు జిటి రోడ్డు నిర్మాణం కోసం సీతంపేట సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ రూ. 2 కోట్లు నిధులతో 2021లో రోడ్డు నిర్మాణానికి స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. అలాగే ఎన్ఆర్ఇజిఎస్ రూ.90 లక్షల నిధులతో గోపిదేవిపేట గిరిజన గ్రామం నుంచి బూర్జమానుగూడ గిరిజన గ్రామ రహదారి నిర్మాణానికి 2022 జనవరి నెలలో స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా మదనాపురం నుంచి అనంతగిరి పేట వరకు రూ.64 లక్షలతో ఇదే ఏడాది తమ్మినేని శంకుస్థాపన చేశారు. అలాగే పాలకొండ-శ్రీకాకుళం సిఎస్‌పి రహదారి నుంచి డొంకలపర్త పంచాయతీ పరిధిలోని హరిపురం- పల్లాపురం గ్రామ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మూడు నెలల్లో పూర్తి చేస్తామని హామీ

ఆయా రోడ్ల శంకుస్థాపనల కార్యక్రమం అనంతరం తమ్మినేని సీతారాం మాట్లాడుతూ కేవలం మూడు నెలల్లోనే గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణాలను పూర్తి చేయాలని అప్పటి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రహదారులు పూర్తయిన తర్వాతనే ఓట్లు కోసం రావడం జరుగుతుందని తెలిపారు. నేటికీ మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రహదారులు పనులు అర్ధంతరంగానే

అధ్వానంగా ఉన్న గిరిజన రహదారులు

నిలిచాయని ఆయా గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నడక యాతన

శంకుస్థాపన చేసి రహదారుల నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోవడంతో తమకు నడకకష్టాలు తప్పడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల్లో రహదారి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన స్పీకర్ తమ్మినేని సీతారాం ఆ తరువాత తమ గ్రామాల వైపు కన్నెత్తిన చూడలేదని గిరిజనులు విమర్శలు గుప్పిస్తున్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు అందకపోవడం వలన నిర్మాణానికి ముందుకు రావడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి అర్ధాంతరంగా నిలిచిన గ్రామ రహదారులను పూర్తిచేసి తమ నడక కష్టాలను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు. ఇదే విషయాన్ని ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ అధికారుల వద్ద ప్రస్తావించగా ఇంతవరకు నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్‌కు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించడం జరిగిందని తెలిపారు. మరో వారం రోజుల్లో రహదారి పనులు ప్రారంభించి బిటి వేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

రోడ్డు నిర్మించాలి

రహదారి నిర్మాణం పూర్తి చేయాలని, దశాబ్దాల కాలంగా సరైన రహదారి లేక అత్యవసర సమయంలో కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తమ గ్రామం వైపు కన్నెత్తి అయినా చూడటం లేదు.

– సవర వెంకటరావు, జంగాలపాడు

ప్రకటనలకే పరిమితం

ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపనలు చేశారే తప్పా రహదారి నిర్మాణం పూర్తి చేయలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామాలకు రహదారుల నిర్మాణం పూర్తి చేయాలి.

– కె.త్రినాథ్, బొడ్లపాడు

దగ్ధమైన ఇళ్లు

రావాడలో ఆరు ఇళ్లు దగ్ధం

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని రావాడ గ్రామంలో సోమవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరు పూరిళ్లు కాలి బూడిదయ్యాయి. ఈ అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో యామల అప్పన్న, ముక్కు రమణ, ముక్కు అశిరయ్య, యామల లచ్చుం, అక్కమ్మ, యామల మజ్జిలకు చెందిన ఇళ్లు కాలిబూదయ్యాయి. యామల మజ్జి, అప్పన్నలకు చెందిన ఇద్దరి ఇళ్లల్లో ఉన్న బంగారం, రూ.70 వేలు నగదు కాలిపోయిందని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. అలాగే మిగిలిన వారి ఇళ్లలో కట్టుకున్న బట్టలు, తిండి గింజలు, విద్యుత్ మీటర్లు, విలువైన వస్తువులు, పత్రాలు కాలిబూడిదయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఫైర్ సిబ్బంది అంచనా వేసారు. తక్షణసాయం కింద రెవెన్యూ అధికారులు నగదు, బియ్యం అందించారు. గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ లంక ప్రభాకరరావు అగ్ని బాధితులకు నిత్యవసర వస్తువులు, బట్టలు అందించారు. తక్షణమే ప్రభుత్వం అదుకుని పక్కా ఇళు మంజూరు చేయాలని కోరారు.

ట్రోఫీని అందజేస్తున్న రోహిత్

క్రికెట్ టోర్నీ విజేత ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం : స్థానిక రోటరీ క్లబ్ అధ్వర్యాన ఆర్‌పిఎల్ సూపర్ ఫైవ్ క్రికెట్ టోర్నమెంట్ కొద్ది రోజులుగా నిర్వహించారు. మండలంలో 32 టీమ్‌లు పాల్గొన్నాయి. సోమవారం నిర్వహించిన ఆఖరి ఆటలో ఇచ్ఛాపురం టీమ్ విన్నర్‌గా, కవిటి టీమ్ రన్నర్‌గా నిలిచాయి. ఈ క్రికెట్ ఆటల ద్వారా స్నేహభావం పెరుగుతుందని, ప్రతిభని పెంచడానికి దోహదపడుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్.రోహిత్ అన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ మాచర్ల రాజకుమార్, అసిస్టెంట్ గవర్నర్ పైడిశెట్టి దినేష్, సభ్యులు కృష్ణమూర్తి, మాటూరు నవీన్‌కుమార్, దేవరపల్లి గోపాలరావు, కాదంభాల నవీన్‌చౌదరి పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారుల పయనం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహరాడూన్‌లో డిశంబరు 1 నుంచి 3వరకు జరగనున్న జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనడానికి 9మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. పోటీల్లో పాల్గొనేందుకు వెళు‌న్న వీరిని సోమవారం ఆర్ట్స్ కళాశాల మైదానంలో వీడ్కోలు తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డివి విద్యాసాగర్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి హాజరయ్యారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి కొమర భాస్కరరావు మాట్లాడుతూ జాతీయ పోటీల్లో జిల్లా నుంచి 9 మంది బాలబాలికలు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. తైక్వాండోలో జిల్లా క్రీడాకారులు సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఇటీవలి తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైనట్టు వెల్లడించారు. కార్యక్రమంలో గేదెల ఇందిరాప్రసాద్, శాసపు జోగినాయుడు, ఎన్.ఈశ్వరరావు, రెడ్డి శివకుమార్, సనపల నరసింహులు,

క్రీడాకారులను అభినందిస్తున్న డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్

కురుటి తారకరామ, సకుముల శివాజీ, కొమర మోహన్ కృష్ణ, పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు రిఫరీగా మోహన్ కృష్ణ

డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ సబ్ జూనియర్స్, క్యాడేట్స్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు రిఫరీగా జిల్లాకు చెందిన కొమర మోహన్ కృష్ణ నియమితులయ్యారు. తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ప్రభాత్ కుమార్ శర్మ నుంచి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ క్వాలిఫైడ్ అంపైర్ గతంలో పలు రాష్ట్రస్థాయి పోటీల్లో రిఫరీగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు.

నేటి నుంచి ఎస్ఎ పరీక్షలు

టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యాన మంగళవారం ఎస్ఎ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ, ప్రయివేట్, విద్యా సంస్థలతో పాటు అన్ని రకాల యాజమాన్యాల పరిధిలోని ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కాలనిర్ణయ పట్టికలో తాజా మార్పులు చేస్తూ... విడుదల చేశారు. 28 నుంచి డిసెంబరు 8 వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాథమికస్థాయి విద్యార్థులకు మాత్రం డిసెంబరు 5తో పరీక్షలు ముగిస్తాయి. జవాబుపత్రాలు మూల్యాంకన డిసెంబరు 9న నిర్వహించి తల్లిదండ్రుల సమావేశంలో ప్రగతి పత్రాలు అందజేస్తారు.

మహిళల ర్యాలీ

కొత్తూరు : మండలంలోని కర్లెమ్మ పంచాయతీ నేతాజీ నగర్ కాలనీలో వెలుగు ఆధ్వర్యాన లింగ వివక్షకు వ్యతిరేకంగా మహిళలు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సిసి జ్యోతి మాట్లాడుతూ స్త్రీ, పురుషులు సమానమనే భావన ప్రతి ఒక్కరిలోనూ కలిగి ఉండాలన్నారు. సమాజంలో స్త్రీలను గౌరవించడంతోనే సమాన భావన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కృష్ణవేణి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జయరాంకు కర్మ వీర్‌చక్ర అవార్డు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

అవార్డు అందుకుంటున్న జయరాం

మండలంలోని రుంకు హనుమంతుపురానికి చెందిన పోలాకి జయరాం ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో లక్షాలది మంది విద్యార్థుల జీవితాల్లో జీవన ప్రమాణాలు అభివృద్ధికి కృషి చేశారు. దీనికి గాను ఈ నెల 27న ఢిల్లీలో కోఫౌండర్ రెక్స్ ఈతూ విజ్ చోప్రా చేతులు మీదిగా కర్మ వీర చక్ర అవార్డును అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మూడు లక్షల మంది విద్యార్థులకు ఉన్నత విద్యకు శిక్షణ, యూనివర్సిటీల్లో, కాలేజీల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో జీవన ప్రమాణాలు అభివృద్ధిపై అవగాహనా తరగతులు నిర్వహించారు. జయరామ్ బెంగుళూరులోని ఆజిమ్ ప్రేమ్జీ యూనివర్సిటీలో ఎంఎ డెవలప్‌మెంట్‌లో పిజి చేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- రణస్థలం

మండల కేంద్రంలో షిర్డీసాయిబాబా ఆలయానికి ఎదురుగా సూర్య ఆస్పత్రి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ ఇడదాసుల విద్య, ఆరోగ్య సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెమ్స్ ఆస్పత్రి రాగోలు సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం సూర్య హాస్పిటల్ ఆవరణలో మంగళవారం నిర్వహించనున్నట్లు డాక్టర్ ఇడదాసుల యశ్వంత్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో కంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్‌కు ఎంపికైన వారికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయబడునని తెలిపారు. ఆపరేషనకు ఎంపికైన వారు మధుమేహం, రక్తపోటు (బి.పి), ఆయాసంతో భాధ పడుతున్న వారు వాడుతున్న మందుల చీటీలు తెచ్చుకోవాలన్నారు. క్యాంపుకు వచ్చినపుడు తలస్నానం చేసుకొని రావాలన్నారు. రూ.5 వేలు విలువ గల బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్ పరీక్షలు ఉచితంగా చేయబడునని తెలిపారు. అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రసాద్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

వెటర్నరీ అసిస్టెంట్‌కు సన్మానం

ప్రజాశక్తి- పొందూరు

మండలం తాడివలస సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగోన్నతిపై వెళ్తున్న పోలాకి ప్రసాద్‌కు సర్పంచ్ తమ్మినైన మనెమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన సేవలను కొనియాడుతూ దుశ్శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సువ్వారి దివ్య, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, పశుసంవర్ధక శాఖ ఎడి పొన్నాడ బాలకృష్ణ, వెటర్నరీ వైద్యాధికారి చింతాడ పద్మావతి, సచివాలయ సిబ్బంది, గోపాలమిత్రలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

టెక్కలి రూరల్ : మండలంలోని రావివలస 220/132/33 కెవిఎస్ఎస్ టెక్కలిలో 33 కెవి మరమ్మతులు నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంఖరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు. వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- సిఎంను కలిసేందుకు అవకాశం కల్పించాలి
- మంత్రి అప్పలరాజును కోరిన రైతుసంఘాల నాయకులు

ప్రజాశక్తి - పలాస

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పలాసలో పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలని రైతుసంఘాల నాయకులు రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజును కోరారు. ఈమేరకు మంత్రిని సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు. జీడి, కొబ్బరి, వరి సాగు చేస్తున్న రైతులు పలురకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారానికి సిఎంకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ముగ్గురు ప్రతినిధులను ముఖ్యమంత్రిని

మంత్రితో మాట్లాడుతున్న రైతుసంఘాల నాయకులు

కలిసేందుకు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రైతు సంఘాల నాయకులు తెప్పల అజయ్ కుమార్, కాంతారావు, కుత్తమ్ వినోద్ కుమార్, గురయ్య, లక్ష్మీనారాయణ, అంబటి ఆనందరావు ఉన్నారు.

ట్యాబ్‌లను అందజేస్తున్న జెసి నవీన్

విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ పాఠశాలల్లో సహిత విద్య అభ్యసిస్తున్న సహిత విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ట్యాబ్‌లు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వినికిడి లోపంతో ఇబ్బందులు పడుతున్న 245 మంది చిన్నారుల్లో మొదటి విడతగా 160 మందికి సోమవారం ట్యాబ్‌లు అందజేశారు. ప్రాజెక్టు నిర్వహణకు దోహదపడేలా వీటిని అందజేసినట్టు సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి రోణంకి జయప్రకాష్ తెలిపారు. సహిత విద్యార్థులతో పాటు వీరికి విద్యాభోదన చేస్తున్న ఐఆర్‌టిలకు ట్యాబ్‌లు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బిసిలకు మోసం

ప్రజాశక్తి- టెక్కలి

రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల ప్రజలను మోసం చేసిందని టిడిపి నాయకులు హనుమంతు రామకృష్ణ విమర్శించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. బిసిల రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించారని అన్నారు. సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. బిసిలకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేశారని తెలిపారు. నామినేటడ్ పదవుల్లో రిజర్వేషన్ పాటించలేదన్నారు.

అన్ని రంగాల్లోను వైసిపి ప్రభుత్వం వైఫల్యమైందని ఆరోపించారు. ఈయనతో పాటు మామిడి రాము, కోళ్ల లవకుమార్, మళ్లా బాలకృష్ణ, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్‌చంద్, సోడిమూడి కిరణ్‌కుమార్, పోలాకి షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

బాధితులకు అండ

ఇచ్ఛాపురం: మండలంలోని కేదారిపురానికి చెందిన నరసింహ శెట్టి, చంద్రమ్మ శెట్టి పూరిళ్లు ఇటీవల దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. రూ.వెయ్యి నగదు, బియ్యం ప్యాకెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధనరెడ్డి, రాజు శెట్టి, గణేష్, రాజేష్, టున్న శెట్టి, రోకళ్ల భాస్కరరావు, కలియ గౌడో, సతీష్, అశోక్, కోగేష్ పాల్గొన్నారు.

అనాథలకు...

పలాస : అనారోగ్యంతో తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథులుగా ఉన్న చిన్నారులకు కాశీబుగ్గ వాసవి మాత సభ్యుల రూ.41,500 నగదు, 5 నెలలకు సరిపోయే నిత్యవసర సరుకులు సోమవారం అందజేశారు. వజ్రపుకొత్తూరు

ఇచ్ఛాపురం : సరుకులను అందజేస్తున్న రాజు

మండలం గునాలపాడుకు చెందిన నర్సింహమూర్తి మృతి చెందగా, వారి పెద్ద అమ్మాయిని హాస్టల్లో చేర్పించారు. మిగతా ఇద్దరు చిన్నారులు వాళ్ల బంధువుల ఇట్లో ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాశీబుగ్గ వాసవి మాత సభ్యులు ఆదుకున్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కోట్ని విజయకుమార్, న్యాయవాది అంధవరపు కళ్యాణ్, వైశ్య యువజన సంఘం సహాయ కార్యదర్శి సింధిరి నరేష్, సూరి, సంతోష్, తంగుడు అచ్యుత్, తలగాన నర్సింహమూర్తిలు పాల్గొన్నారు.

రైతులపై చిన్నచూపు తగదు

ప్రజాశక్తి- ఆమదాలవలస

రైతు సమస్యలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. సోమవారం రైతు సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ ఎస్.గణపతికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగునీరు అందక రైతులు వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి కరువు కోరల్లో చిక్కుకున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కరువు జిల్లాల్లో శ్రీకాకుళం జిల్లాలోని ఒక్క మండలం కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. సాగునీటి కాలువల్లో పూడికలు తీయకపోవడం వలన రైతులే తీసుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. జీడి రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, అఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణం అర్ధాంతరంగా పనులు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నారాయణపురం ఆనకట్టు షట్టర్లు మూలకు చేరడంతో నీరు సముద్రం పాలవుతుందన్నారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు, మాజీ ఎంపిపి బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కార్యదర్శి లఖినేని నారాయణరావు, సాయిరాం, బొత్స రవణ, జి.దాలయ్య, షణ్ముఖరావు కృష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొత్తకోట్ల సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్‌కు పలు అంశాలపై వినతిపత్రం అందించారు. పంట కాలువల్లో పూడికతీతకు నిధులు కేటాయించి, మరమ్మతులు జరపాలని, కాలువల కూడలి ప్రాంతాల్లో తుప్పుపట్టి పాడైన షట్టర్ల స్థానంలో కొత్త వాటిని బిగించాలని

ఆమదాలవలస : వినతిపత్రాన్ని అందజేస్తున్న సత్యవతి

వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కె. లక్ష్మీ, కె.జోగినాయుడు, వై.సూర్యనారాయణ, ఎ.జగదీష్ నాయుడు, ఎం. గణేష్, డి.బోగినాయుడు, ఎ.రాము నాయుడు ఎ.వెంకటనాయుడు పాల్గొన్నారు.

పలాస : పలాస నియోజకవరాన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు సాసుమాన శ్యామసుందరరావు, మజ్జి బాబూరావులు కోరారు. ఈ మేరకు ఆర్‌డిఒ భరత్ నాయక్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్ సాహు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మట్టిని తొలగించాలని వినతి

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు రాజపురం వద్ద నిర్మిస్తున్న వంతెనల మట్టితో రైతులకు తీవ్ర నష్టం చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోత మధుసూదనరావు కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దీనివల్ల ఆరు వేల ఎకరాల్లో పండిన పంటలు నష్ట పోవాల్సి ఉంటుందని అన్నారు. వెంటనే మట్టిని తొలగించాలని, లేదంటే రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరిం చారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో వంశధార ఆయకట్టు ప్రాంతంలో రైతులు ఏటా కరువుతో, ముంపులతో నష్టపోతున్నారని వివరించారు. విన తిపత్రం అందజేసిన వారిలో డిసిసి జనరల్ సెక్రటరీ డాక్టర్ గోపాలకృష్ణ, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు ఆనందరావు, పప్పు జగ్గారావు, కె.వెంకటరమణ, దాట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఫణీంద్రకుమార్

కేంద్ర పథకాలపై అవగాహన

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ అన్నారు. మండలంలోని జర్జంగి పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని అన్నారు. వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడంతో లబ్ధిచేకూరడం లేదని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో మండల ఎఒ ఎస్.గోవిందరావు, బిజెపి మండల పార్టీ అద్యక్షుడు మెట్ట తిరుమలరావు, ఉప్పాడ శ్యామలరావు తదితరులుపాల్గొన్నారు.

ఆశ్రా సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వినియోగదారుల హక్కుల పరిరక్షణ, వివాదాల పరిష్కారంలో ఆశ్రా సేవలు (అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్) ప్రశంసనీయమని వినియోగదారుల కేంద్ర మంత్రిత్వ శాఖా కార్యదర్శి డాక్టర్ రోహిత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో కానుస్టుషనల్ క్లబ్‌లో నిర్వహించిన అంర్జాతీయ సదస్సులో ప్రముఖ నటుడు ఆలీ, ఆలీ సతీమణి జుబేదా ఆలీ, నటుడు,

అవార్డు అందుకుంటున్న గంజి ఎజ్రా

మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి, రేరా చైర్మన్ సత్యనారాయణలతో పాటు శ్రీకాకుళం జిల్లా ఆశ్రా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఎజ్రా, లఖినాన. రవికుమార్, అనిల్ రాజ్, కట్టా పార్ధ సారధి ఉన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’ సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- నందిగాం

డిసెంబరు 15 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం సచివాలయాలకు అందజేసిన క్రీడా సామగ్రిని ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.శివప్రసాద్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 22 సచివాలయాలకు క్రికెట్, వాలీబాల్, షటిల్, రింగ్ టెన్నిస్ క్రీడలకు సంబంధించి సామగ్రిని పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. సచివాలయ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో క్రీడలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, కర్లపూడి సర్పంచ్ తమిరి రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీలకు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు, మండల ప్రత్యేక

నందిగాం : క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంపిపి శ్రీరామ్మూర్తి

ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. సిఎం జగన్ క్రీడలకు పెద్దపేట వేస్తున్నారని అన్నారు. మండలంలోని 27 సచివాలయాలకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, రింగ్ కిట్లు అందజేయాలని ఎంపిడిఒ సిహెచ్. ఈశ్వరమ్మ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొల్లి భాస్కరరావు, బచ్చాల ధర్మారావు, విద్యాసాగర్, విఘ్నేష్, తిరుపతిరావు, నరేష్ పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్‌లో షేక్ మదీనా సత్తా

ప్రజాశక్తి- రణస్థలం

మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో రణస్థలం మండలం జెఆర్ పురం గ్రామానికి చెందిన షేక్ మదీనా తమసత్తా చాటుకున్నారు. రాష్ట్రస్థాయిలో తృతీయస్థానాన్ని సంపాదించుకున్నారు. మండలం జెఆర్ పురం గ్రామానికి చెందిన షేక్ మదీనా ఇటీవల యలమంచిలిలో జరిగిన రాష్ట్రస్థాయి మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ 70, 80 కేటగిరీల్లో పాల్గొని తృతీయ స్థానాన్ని సంపాదించుకున్నారు. గతంలో కూడా మదీనా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఐదవ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ విజయం సాధించిన షేక్ మదీనాను ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఛైర్మన్ ఎన్.ఈశ్వరరావు అభినందించారు. ఆయనకు కావలసిన సహకారాన్ని అందిస్తానన్నారు. భవిష్యత్తులో ఏ స్థాయి పోటీలకైనా పాల్గొనడానికి సిద్ధం కావాలని, అందుకు కావాల్సిన సహకారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ

యోగా పోటీలకు 11మంది ఎంపిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తమిళనాడు రాష్ట్రం మద్రాసులో ఉన్న అన్న యూనివర్సిటీలో అంతర్ యూనివర్సిటీ జాతీయస్థాయి యోగా పోటీలకు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నుంచి 11మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అంబేద్కర్ యూనివర్సిటీ నిర్వహించిన సౌత్‌వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ యోగా మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్‌లో బాలుర డిగ్రీ కళాశాల నుంచి బాలురు ఆరుగురు, ఐదుగురు బాలికలు ఎంపికయ్యారు. డిశంబరు 1నుంచి 4వరకు అంతర్ యూనివర్సిటీ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయవాదులు

రాజ్యాంగంపై అవగాహన అవసరం

పలాస : రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని పలాస కోర్టు సీనియర్ న్యాయవాదులు ఎన్.విశ్వేశ్వరరావు, బి.కె.ఆర్.పట్నాయిక్ అన్నారు. మండలంలోని లీగల్ సర్వీసస్ కమిటీ పలాస ఆధ్వర్యాన స్థానిక కోర్టులో రాజ్యాంగ ఆమోద దినోత్సవం, న్యాయ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల న్యాయ సేవాధికార సంస్థ యందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని అన్నారు. ఈ సదస్సులో సీనియర్ న్యాయవాధి ఎస్.వి.రమణ, కోర్టు సూపరింటెండెంట్ పాణిగ్రాహి పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

పొందూరు: మండలంలోని గారపేట (కృష్ణాపురం)లో చెందిన అంబల్ల శ్రీనివాసరావు, లక్ష్మి మొదటి నుంచి వైసిపి వీరవిధేయుడుగా ఉన్న ఎంసి డైరెక్టర్ కెల్ల సురేష్ కుమార్‌లు పార్టీని వీడారు. ఈ మేరకు టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరినవారికి రవికుమార్ టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. వీరితో పాటు 150 కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.రామ్మోహన్, నాయకులు కూన సత్యనారాయణ, అన్నెపు రాము, సీపాన శ్రీరంగనాయకులు, గాడు నారాయణరావు, బలగ శంకరభాస్కర్, బాడాన గిరి, ఎ.చినరంగ, చింతాడ వాసుదేవరావు, పైడి ప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న రవికుమార్

ఏకపక్షంగా పోలింగ్ బూత్ ఏర్పాటు సరికాదు

ప్రజాశక్తి- పలాస

ప్రతిపక్ష పార్టీకి తెలియజేయకుండా మండలంలోని బొడ్డపాడు పంచాయతీ మామిడిపల్లిలో కొత్తగా బూత్ ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని టిడిపి పంచాయతీ అధ్యక్షులు మురిపింటి ఖగేష్ అన్నారు. ఈ మేరకు ఆర్‌డిఒ భరత్ నాయక్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరికీ సమాచారం లేకుండా స్థానిక అధికార పార్టీ, పంచాయతీ కార్యదర్శి మీన ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సబబువు కాదన్నారు. ఇక్కడ బూత్ ఏర్పాటైతే మా గ్రామంలో ఒకే సామాజిక తరగతి మెజారిటీ ఉండడం వల్ల అనేక విద్వేశాలకు దారి తీస్తాయని వాపోయారు. అదేవిధంగా గ్రామానికి తాగునీటి సదుపాయానికి ట్యాంకు ఏర్పాటు చేయాలని ఆర్‌బ్ల్యుఎస్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సార జోగారావు, ఎం.కుమారారాజా, మామిడి కమల, కిక్కర ఢిల్లీరావు, బొడ్డు దుశ్యంత్, తామాడ అప్పారావు, బొడ్డు జగన్, పోతనపల్లి తాతారావులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

'మానవత' సేవలు విస్తృతం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు మరింత విస్తృతం చేయడం ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని జిల్లా కన్వీనర్ డి.విష్ణుమూర్తి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న మానవత సంస్థ కార్యాలయంలో సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపకులు రామ చంద్రారెడ్డి ఈ నెల 30న జిల్లాకు రాను న్నారని, ఆయన చేతుల మీదుగా జిల్లా ప్రజలకు అవసరమైన రెండు ఫ్రీజర్ బాక్కులు, అంతిమ యాత్రకు అవసరమైన శాంతిరథం అందిం చనున్నట్టు తెలిపారు. సేవలను ప్రజలకు చేరువ చేయడం అందరి బాధ్యతన్నారు. సమా వేశంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ పొన్నాడ రవికుమార్, ట్రెజరర్ బి.వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు లక్ష్మణరావు, రాంగోపాల్, డి.పార్వతీశం, ప్రవీణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విష్ణుమూర్తి

శివాలయాలు కిటకిట

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని నగరంలో శైవ క్షేత్రాలకు యాత్రికుల రద్దీ పెరిగింది. నాగావళి నదీ తీరాన ఉన్న ప్రధాన శైవక్షేత్రం ఉమా రుద్ర కోటేశ్వరస్వామి, ఉమా జఠలేశ్వరస్వామి, ఇతర శివాలయాలతో పాటు కల్లేపల్లిలో ఉన్న మణి నాగేశ్వరస్వామి ఆలయానికి యాత్రికులు పోటెత్తడంతో సందడి నెలకొంది. యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లుతో పాటు ఉచిత ప్రసాదాలు, తాగునీటి సౌకర్యం కల్పించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి యాత్రికులు తరలిరావడంతో రద్దీ పెరిగింది.

ఆకట్టుకున్న శివలింగం

ఇచ్ఛాపురం : మండలంలో మండపల్లి పంచాయతీ భవానీపురం అంగన్వాడీ కేంద్రంలో బియ్యం, పప్పులతో తయారు చేసిన శివలింగం అందరినీ ఆకట్టుకుంది. అంగన్వాడీ కార్యకర్త నరసమ్మ చిన్నారులతో ఈ శివలింగతాన్ని తయారు చేయించారు.

ఎండల మల్లన్నకు...

టెక్కలి రూరల్ : మండలంలో రావివలస ఎండల మల్లిఖార్జునస్వామి దర్శనానికి యాత్రికులు పోటెత్తారు. కార్తీకమాస రెండు సోమవారం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఒడిశా నుంచీ వేల మంది యాత్రికులు సోమవారం వేకువజాము నుంచే దర్శనానికి తరలివచ్చారు. సర్పంచ్ సర్లాన బాలకృష్ణ, కార్యదర్శి సింహాచలం, ఆలయ ఇఒ జి.ప్రసాదబాబు యాత్రికులకు అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. డిఎస్‌పి బాలచంద్రారెడ్డి అధ్వర్యాన సిఐ సూర్యచంద్రమౌళి, ఎస్ఐ రామకృష్ణ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

టెక్కలి రూరల్ : దర్శించుకుంటున్న యాత్రికులు

ఇంటి పన్ను వసూలు వేగవంతం

ప్రజాశక్తి- నౌపడ

ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ కార్యదర్శులకు ఆదేశించారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కార్యదర్శులతో సమీక్షించారు. పంచాయతీలో జరుపుతున్న ఇంటి పన్నులు, నగదు రహిత లావాదేవీలు, స్వామిత్వపై పురోగతి, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి విక్షిత్ భారత్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.ప్రేమలీల, విస్తరణ అధికారి గోపాలరావు, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఢిల్లీశ్వరరావు, రాజు విజయ్‌కుమార్, సిద్ధార్థ పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న రమణ

బాలలను పనిలో పెట్టడం నేరం

షాపులను పరిశీలిస్తున్న రాధాకుమారి

కోటబొమ్మాళి: బాల కార్మికులను దుకాణాల్లో పెట్టరాదని, అలా పెట్టడం చట్టరీత్యా నేరమని, వాటువంటి షాపు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని టెక్కలి సహాయ కార్మిక అధికారి ఆర్.రాధాకుమారి అన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు దుకాణాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బాలలు పాఠశాలలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎహెచ్‌టియు ఎస్ఐ ఎస్.కేశవరావు, డి.సీతారాం, జిల్లా బాలల రక్షణవిభాగం సిబ్బంది రాజు, గణపతిరావు, చైల్డ్‌లైన్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు మొక్కల వితరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎస్ఎం.పురం రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో నాటేందుకు మొక్కలు సోమవారం బహుకరించారు. పాఠశాలలకు లక్ష మొక్కలు పంపిణీ చేసే బృహత్ కార్యక్రమంలో భాగంగా తొలుత తాము చదువుకున్న ఎస్ఎం పురం పాఠశాలలో మొక్కల పంపిణీని పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు శిష్టు జగదీష్, అమర్నాధ్, గుమ్మడి నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.శివప్రసాద్‌కు మొక్కలను బృందం అందజేశారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని పూర్తిగా సంరక్షించే బాధ్యతను ప్రిన్సిపాల్ విద్యార్థులకు అప్పగించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా విద్యార్థులను, ఉపాధ్యాయులను సమన్వయం చేసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని జగదీష్ చెప్పారు.

మొక్కలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

'దక్షిణ భారత్'లో విద్యార్థుల ప్రదర్శన

నందిగాం : మండలంలోని లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రూపొందించిన రుదిరయాన్ నాటిక దక్షిణ భారతదేశ పోటీలో ప్రదర్శన చేపట్టారని ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. కర్నాటక రాష్ట్రం బెంగుళూరులోని మోక్ష గుండం విశ్వేశ్వరయ్య మ్యూజియంలో నిర్వహించిన పోటీల్లో మన రాష్ట్రం నుంచి ఎంపికైన ప్రదర్శన పోటీలో ప్రదర్శించారని అన్నారు. మూఢ నమ్మకాలపై రూపొందించిన ఈ నాటిక ప్రదర్శనపై పలువురు అభినందించారు. దక్షిణ భారత స్థాయి పోటీల్లో ఎంపిక కావడంపై పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- లావేరు

కార్తీకమాసం సందర్భంగా బెజ్జిపురం గ్రామంలో శనివారం నిర్వహించు కోటి దీపోత్సవం, అయ్యప స్వామి అంబళం పూజ ఆహ్వాన పోస్టర్‌ను కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇజ్జాడ శ్రీనివాసరావు, పిన్నింటి మధుబాబు, ప్రధాన అర్చకులు ఆరవెల్లి సురేష్ కుమార్ శర్మ, ఇజ్జాడ అప్పారావు, వడ్డిపల్లి శ్రీనివాసరావు, ఇజ్జాడ సన్యాసినాయుడు, దన్నాన శ్రీని వాసరావు, ఇజ్జాడ విశ్వనాథం, ప్రసాద్, నారాయణరావు, లక్ష్మీనాయుడు, ధర్మారావు, గణపతి, మల్లేశ్వరరావు, శ్రీను, నాగేశ్వరరావు, రాంబాబు, పాల్గొన్నారు.

టిడిపి ఫ్లెక్సీలు చించివేత

పలాస : మండలంలోని కైజోలలో బాబు సూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. అందులో ముద్రించిన 6 పథకాలు, మహిళలకు ఆకట్టుకోవడంతో తట్టుకోలేని కొంతమంది ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు కుత్తుమ్ లక్ష్మణరావు, వంకల కూర్మారావు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి చర్యలు మానుకోవాలని, ధైర్యంగా ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధం కావాలన్నారు.

ఆరోగ్య సురక్షకు స్పందన

ప్రజాశక్తి- బూర్జ

మండలంలో అప్పలపేట గ్రామ సచివాలయ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. జెడ్‌పిటిసి రామారావు, రాష్ట్ర టిట్కో డైరెక్టర్ గోవిందరావు పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు పెద్ద ఎత్తున ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రవీంద్రబాబు, తహశీల్దార్ రమణారావు, వైద్యాధికారులు రాజశేఖర్, రోజా, అనూష, ప్రత్యేక ఆహ్వానితులు నాగేశ్వరరావు, బొడ్డేపల్లి నాగేశ్వరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన రమణమూర్తి

పోలాకి: తెలుగు దేశం పార్టీ నాయకులు నారా లోకేష్ పున్ణప్రారంభించిన యువగళం పాదయాత్రలో నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సోమవారం రాజోలులో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. అనంతరం కొద్దిసేపు ఆయనతో పాదయాత్రలో పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా పరికరాలు

వజ్రపుకొత్తూరు : మండలంలోని అక్కుపల్లి మత్స్యకార గురుకుల పాఠశాలకు క్రీడా పరికరాలు, కుర్చీలను అదే గ్రామానికి చెందిన కాస ముకుందరావు, కాస వెంకటస్వామిలు సోమవారం ప్రిన్సిపాల్ ఎం.పాపారావుకు అందించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. కార్యక్రమంలో కె.సోమశేఖర్, కె.త్రినాథరావు, చొక్కర ధనరాజ్, ఎ.దుర్గారావు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్

బూర్జ: మండలంలో పాలవలస గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మండల బిసిసెల్ అధ్యక్షులు మామిడి దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో దాసిరెడ్డి వెంకునాయుడు, జల్లు పోలునాయుడు, కడగల కృష్ణ, పాలవలస నారాయణరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకులు బెండి అన్నపూర్ణ అన్నారు. మండలంలోని శ్రీజగన్నాథపురం పంచాయతీ బిర్లంగిలో బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి మేనిఫెస్టోతో కూడిన పోస్టర్లను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొర్రాయి మల్లేషు, సాసుమంతు ఆనంతరావు పాల్గొన్నారు.

3న వాకర్స్ వేడుకలు

శ్రీకాకుళం అర్బన్ : విజయనగరం వేదికగా డిసెంబర్ 3న జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు 102 క్యాబినెట్ వేడుకలకు జిల్లాలో వాకర్స్ క్లబ్స్‌లో ఉన్న సభ్యులంతా తరలి రావాలని వాకర్స్ సంస్థల గవర్నర్ కె. సత్యం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో వాకర్స్ క్లబ్‌ల ప్రతినిధులను ఆయన స్వయంగా కలుసుకుని ఆహ్వాన పత్రికలను అంద జేశారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు గేదెల ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.